పాఠం

# 4. బతుకమ్మలెత్తుదాం !




తీరొక్క రంగూల ఉయ్యాలో
　　రామచిలుకలోలె ఉయ్యాలో
ఓణీలు జడకుచ్చులు ఉయ్యాలో
　　ఒయ్యార మొలకంగ ఉయ్యాలో
బుట్టబొమ్మలోలె ఉయ్యాలో
　　బుజ్జిపాపలు కదిలె ఉయ్యాలో
అద్దాల రవికెలు ఉయ్యాలో
　　ముత్యాల చీరెలు ఉయ్యాలో
నడుముకూ వడ్డాణం ఉయ్యాలో
　　నాణ్యమైన నగలు ఉయ్యాలో
నిండైన గాజుల్ల ఉయ్యాలో
　　బతుకమ్మలెత్తిరి ఉయ్యాలో
బాజ భజంత్రీలు ఉయ్యాలో
　　సన్నాయి డప్పుల్ల ఉయ్యాలో
నడిచేటి పాదాలు ఉయ్యాలో
　　నదులనూ బోలు ఉయ్యాలో
వాడవాడేకమై ఉయ్యాలో
　　ఊరి మధ్యన చేరి ఉయ్యాలో
సొంపైన పాటల్ల ఉయ్యాలో
　　బతుకమ్మలాడిరి ఉయ్యాలో



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని బొమ్మను చూడండి. ఎవరెవరు ఎట్లా తయారైనారో చెప్పండి?

(ఆ) వాళ్ళంతా ఏం చేస్తున్నారు? ఎక్కడికి పోతున్నారు?

(ఇ) బతుకమ్మ పండుగకు మీరెట్లా తయారైతారో చెప్పండి.

(ఈ) బతుకమ్మ పండుగకే గాక ఇంకా ఎప్పుడెప్పుడు పూలను ఉపయోగిస్తారో చెప్పండి.

(ఉ) ఊరేగింపుగా పోయే పండుగలు ఇంకా ఏమేం ఉంటాయి?

## చదువండి

(అ) ఇచ్చిన వాక్యాలు గేయంలో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.


1. ఓణీలు జడకుచ్చులు ఉయ్యాలో
2. నిండైన గాజుల్ల ఉయ్యాలో
3. వాడవాడేకమై ఉయ్యాలో
4. నాణ్యమైన నగలు ఉయ్యాలో



(ఆ) కింది పదాలు గేయంలో ఎక్కడున్నవో గుర్తించండి. ఆ పదాలకు '◯' చుట్టండి.

1. రామచిలుక
2. బాజ భజంత్రీలు
3. నడుముకూ
4. బుట్టబొమ్మలోలె
5. నాణ్యమైన
6. నడిచేటి
7. కదిలె
8. నదులనూ





SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

(ఇ) పాఠం చదవండి. పాఠంలోని గుణింతాక్షరాలను కింది పట్టికలో రాయండి.

| ు | ూ | ృ | ె | ే | ై |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |



(ఈ) కింది గుణింతాక్షరాలు కలుపుతూ చదవండి. పదాలు రాయండి.

కుం, పం, మం → చె

పై → న, రు, స

పూ → త, జ, లు

నే, చే, మే → సె



**రాయండి**

(అ) కింది అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ు | | | | | | | | | | | | | | | | | | | | | |
| ూ | | | | | | | | | | | | | | | | | | | | | |
| ృ | | | | | | | | | | | | | | | | | | | | | |
| ె | | | | | | | | | | | | | | | | | | | | | |
| ే | | | | | | | | | | | | | | | | | | | | | |
| ై | | | | | | | | | | | | | | | | | | | | | |

SCERT TELANGANA

**(ఆ)** ముందు గళ్లలోని మీరు రాసిన గుణింత అక్షరాలు ఉపయోగించి పదాలు రాయండి.

ఉదా: మునగ　　కూతురు　　గెలుపు　　కేక　　జైలు

______　______　______　______　______

______　______　______　______　______

______　______　______　______　______

**(ఇ)** కింది గళ్ళలోని అక్షరాలు చదువండి. వాటితో ఏర్పడే పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| తే | రై | జే | గే | ల |
| తు | కే | నే | రు | ద |
| కా | పా | కు | లు | బు |
| పూ | టు | కి | క | డు |
| పై | మె | త | మై | డ |

ఉదా: రైతు　　మెడ

______　______


______　______


______　______

______　______


**(ఈ)** కింది బొమ్మల పేర్లు చెప్పండి. వాటితో వాక్యాలు రాయండి.

1) 


2) 

3) 

4) 

5) 

ఉదా: ఇది ఒక రూపాయి.

1. ................................
................................

2. ................................
................................

3. ................................
................................


4. ................................
................................

5. ................................
................................

SCERT TELANGANA

## సృజనాత్మకత

'సీతాకోకచిలుక' బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాని గురించి రాయండి.



SCERT TELANGANA